10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం 8 అక్టోబర్ 2024 పేజీలు 8



బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో 60 లక్షలతో సీసీరోడ్డుపై చర్యలేవి..?

# ముడుపులిస్తే 'అలా' వదిలేస్తం..? లేకుంటే 'ఇలా' కూల్చేస్తం..?

- డి.పోచంపల్లి సర్వే నెం.200/1 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం 'తప్పు' అంటూ కూల్చివేతలు..
- బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకు కలెక్టర్ నిధుల మంజూరు..
- అక్కడో న్యాయం.. ఇక్కడో న్యాయమా..? అధికారులు ఏం చెబితే అదే చట్టమా..?

మాధవ్ పత్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 7:

దుండిగల్ మండలంలో అధికారుల కనుసన్నల్లోనే ప్రభుత్వ భూములు, చెరువులు కనుమరుగు అవుతున్నాయి.. చర్యలు చేపట్టలేని రెవెన్యూ, కబ్జాదారుల సహకరించడానికి, ఎంతటి దారుణాలకైనా అధికారులు వెనకాడటం లేరు.. నిజాయితీగా వార్తలు రాస్తున్న విలేఖరులపై కేసులు నమోదు చేస్తూ.. పరోక్షంగా జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. పంచాయతీరాజ్ అధికారులు, జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఒక్కటై..! ప్రభుత్వ భూమి కబ్జాదారులకు సహకరించే విధంగా..! తప్పుడు సీసీరోడ్డుకి నిధులు మంజూరు చేయిస్తున్నారు.. ఈ వ్యవహారాన్ని అమలు చేయడంలో స్థానిక తహశీల్దార్ ప్రధాన పాత్ర పోషించడం గమనార్హం..! సీసీరోడ్డు నిర్మాణం పూర్తి చేశారని వార్తలు వచ్చినా నేటికీ చర్యల్లేవు.. కానీ బౌరంపేట్‌లో ఓ వెంచర్ నిర్వాహకులు ప్రజల ఆస్తులను (ప్రభుత్వ భూమి, గ్రేవియార్డ్, చెరువు స్థలం) కబ్జా చేస్తున్నారు..! సదరు ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు వేసే సీసీరోడ్డు నిర్మాణానికి కూడా మూడు శాఖల అధికారులు ప్రోత్సహించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. పలు పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలతో విషయాన్ని గ్రహించి, ఏమి తెలియనట్టు "సహజ నటులైన రెవెన్యూ అధికారులు" హుటాహుటిన సోమవారం సీసీరోడ్డును కూల్చివేతలు చేపట్టడం గమనార్హం.. ఇక్కడ సీసీరోడ్డు తప్పని కూల్చివేశారు సరే అభినందించాలి.. కానీ 227 ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షలు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారు.. కమ్మ సంఘం కళ్యాణ మండపంపై అంతగా సహకరించే జిల్లా అధికారి ఎవరు..? కమ్మ సేవాసమితిపై సానుభూతి ఉంటే..! ప్రభుత్వ భూమిలో సీసీరోడ్లు వేసి కబ్జాకు వదిలేస్తారా..? ఇలాంటి అధికారుల చేతిలో ప్రజల ఆస్తులను పెట్టి ప్రభుత్వ చోద్యం చూడటం పలు అనుమానాలకు తావిస్తోంది..

- మేడ్చల్ జిల్లాలో నియంతృత్వం విధానాలతో అధికారుల విధుల నిర్వహణ..
- దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అధికారుల వింత పోకడలు..
- దొమ్మర పోచంపల్లిలో సీసీరోడ్డు నిర్మాణం తప్పే..! బహుదూర్‌పల్లి ప్రభుత్వ భూమిలో ఎలా సరైనది..!
- కింది నుండి పైస్థాయి వరకు ధనార్జనే ధ్యేయంగా అధికారుల వ్యవహార శైలి..?
- కబ్జాదారుల కోసం పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్, సిడిపి నిధులు దుర్వినియోగం..
- కబ్జాదారుల వద్ద ముడుపులు పుచ్చుకుని వార్తలు రాసిన విలేఖరిపై కేసులు..!
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. యథా రాజా తథా ప్రజా అన్న తీరు..!
- దుండిగల్ రెవెన్యూ పరిధిలో మరోచోట ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వెంచర్‌కి సీసీరోడ్డు..
- పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై డి.పోచంపల్లి సర్వే నెం.200/1 సర్కారు స్థలంలో సీసీరోడ్డు డిమాలిషన్..
- ఫిర్యాదులు అందితేనే.. పత్రికల్లో వార్తలు వస్తేనే.. చర్యలా..లేకుంటే అవికూడా ఉండవా..?
- బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో చర్యలు ఎందుకు లేవు..? ముడుపులేనా కారణం..?





-2లో

దొమ్మర పోచంపల్లి 200/1 ప్రభుత్వ భూమిలో ల్యాండ్‌మార్క్ వేసిన సీసీరోడ్డు కూల్చివేత..

## వాసవి కన్‌స్ట్రక్షన్.. అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి..

### బాచుపల్లి కోమటికుంట కబ్జాలపై బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..



- కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో 8, 9, బ్లాక్‌లు హైరైజ్ టవర్‌లు..
- చెరువులోని వాసవి స్థలానికి బదులు..! వేరేచోట భూమిని కేటాయించడం చట్టరీత్యా చెల్లదు..
- ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ కలిపి ఎకరం స్థలం బదిలీకి అనుమతిస్తూ కలెక్టర్‌కి ఇరిగేషన్ ఈఈ లేఖ..
- ఎక్స్‌చేంజ్ చేసే అధికారం కలెక్టర్‌కి గాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని లేదని సతీష్ వాదన..
- జిల్లా కలెక్టర్ హైకోర్టుకి సరైన కౌంటర్ దాఖలు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు..

-3లో

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.... ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

- పొలానికి బైక్ పై వెళ్లి తిరిగొస్తుండగా ఘటన
- బైక్ ను ఢీకొట్టిన కర్ణాటక ఆర్టీసీ బస్సు
- మృతుల స్వగ్రామంలో తీవ్ర విషాదం

-4లో



# ముడుపులిస్తే 'అలా' వదిలేస్తం..? లేకుంటే 'ఇలా' కూల్చేస్తం..?

ల్యాండ్‌మార్క్ సీసీరోడ్డు.. కూల్చివేతలకు ముందు ఇలా..






ల్యాండ్‌మార్క్ వెంచర్‌కి ప్రభుత్వ భూమిలో ఇలా సీసీరోడ్డు పనులు..

## ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డును కూల్చివేత..

త్రిపుర ల్యాండ్‌మార్క్ వెంచర్ నిర్వాహకులు తాజాగా దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.200/1 ప్రభుత్వ స్థలం, గ్రేవియార్డ్ స్థలం, ఓ చెరువు స్థలం ఆక్రమించి దర్జాగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారని..! సోమవారం పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలతో అధికారులు అప్రమత్తం అయ్యారు.. సదరు వెంచర్ నిర్వాహకులు సారెగూడెం శ్మశానవాటిక, కొంత ప్రభుత్వ భూమి, కొంత చెరువు స్థలాన్ని ఆక్రమించి 40 ఫీట్ల వెడల్పుతో, సుమారు రూ.90 లక్షల వ్యయంతో "త్రిపుర ల్యాండ్‌మార్క్-5" వెంచర్‌కి వెళ్లడానికి సీసీరోడ్డు నిర్మించారు.. ఇంత జరుగుతున్నా స్థానిక రెవెన్యూ అధికారుల చర్యల్లేవు, ఇరిగేషన్ ఊసేలేదు, ఈ విషయంపై సోమవారం పలు దినపత్రికల్లో వార్తలు ప్రచురించగా జిల్లా యంత్రాంగం స్పందించింది.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సీసీరోడ్డును జేసిబితో కూల్చివేశారు.. ల్యాండ్ మార్క్-5 వెంచర్ కోసం సర్వే నంబర్ 200/1 ప్రభుత్వ భూమిని ఆక్రమించి, డిపి పల్లి మల్లన్న గుడి నుండి ల్యాండ్ మార్క్-5 వరకు సుమారు రూ.90 లక్షల వ్యయంతో 40 ఫీట్ రోడ్డు నిర్మాణానికి అధికారుల అనుమతి లేకుండా ఈ సీసీరోడ్డు నిర్మించినట్లు సమాచారం.. దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్‌కి చెంది 500 గజాల స్థలం కూడా కబ్జాకు గురైనట్లు కౌన్సిలర్ మహేందర్ యాదవ్ పెన్ పవర్‌కి తెలిపారు.. ఇప్పటికే సగం రోడ్డు నిర్మాణం పూర్తి చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియకపోవడం విడ్డూరం అంటూ స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు.. పత్రికల్లో వార్తలు వస్తేనే స్పందిస్తారా అంటూ అధికారులపై విమర్శలూ లేకపోలేదు.. ఎట్టకేలకు స్పందించిన ఉన్నతాధికారులు ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నిర్మించిన సీసీ రోడ్డును జేసీబీ సహాయంతో తొలగించారు..

**హైకోర్టు పరిధిలో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణానికి 2023 ఏప్రిల్ నెలలో కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రొసీడింగ్ ఇచ్చినట్లు పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్ నిధుల ప్రొసీడింగ్‌లో పేర్కొన్నారు.. 2023 అక్టోబర్ 7న పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.. పెన్ పవర్ దినపత్రికలో ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం అంటూ వచ్చిన వార్తకు అప్పటి మహిళా తహశీల్దార్ స్పందించి పనులు నిలిపివేశారు.. ఆతర్వాత ఏడాది పాటు సైలెంట్‌గా ఉన్న కబ్జాదారులు 2024 ఆగష్టు నెలలో పనులు ప్రారంభించారు పనులు పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్త కథనాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా సహకరించి సీసీరోడ్డు పూర్తిచేశారు.. కబ్జాదారులకు సహకరించడానికే అయితే ఈ కోర్టు కేసులు, కబ్జాదారులకు నోటీసులు ఎందుకో..ఒక కలెక్టర్‌గా హైకోర్టును ధిక్కరిస్తున్నారా..? అధికారులు ఏం చేదినా చెల్లుబాటు అవుతుందని ఇష్టానుసారంగా ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరిస్తే ఎక్కడో ఓచోట సమాధానం చెప్పక తప్పదు..**

-

మొదటి

**పేజి తరువాయి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ "త్రిపుర ల్యాండ్‌మార్క్" బరితెగింపు.. వెంచర్ ఉన్న ప్రతీచోట కబ్జాలే లక్ష్యంగా ల్యాండ్‌మార్క్ నిర్వాహకులు వ్యవహరిస్తున్న వైనం.. తెలంగాణలో ఓ సామెత "నడమంత్రపు" సిరి అనే నానుడికి ఓ బీఆర్ఎస్ నేత అద్దం పడుతూ సదర వెంచర్ నిర్వాహకులకు అండగా ఉంటూ ల్యాండ్‌మార్క్‌తో ఓ ఒప్పందం కుదుర్చుకున్నాడని ఆరోపణలు.. సదరు బీఆర్ఎస్ నేతకు ఒక్కో వెంచర్‌కి 3-4 విల్లాలు రాసివ్వాలట..? అందుకే సంబంధిత వెంచర్ కబ్జాలపై ప్రతిచోటా అధికారులను మేనేజ్ చేస్తారని విమర్శలు వస్తున్నాయి.. "త్రిపుర ల్యాండ్‌మార్క్" వెంచర్‌లు అంటేనే ప్రభుత్వ భూములు, చెరువులు, కట్టుకాలువలు కబ్జాచేసిన ఆధారాలు ఉన్నాయి.. తాజాగా సదరు బీఆర్ఎస్ నేత ఆశిస్సులతో వెంచర్‌కి సీసీరోడ్డు నిర్మాణం చేపట్టగ.. పత్రికల్లో వచ్చిన కథనాలకు వెంటనే సీసీరోడ్డును కూల్చివేయడం హర్షించదగిన విషయం..దబౌరంపేట్ సర్వే నెం.694 ప్రభుత్వ భూమి ఆక్రమించి ల్యాండ్‌మార్క్-1 లో విల్లాల నిర్మాణం.. ల్యాండ్‌మార్క్-2 బౌరంపేట్ పెద్దచెరువు కట్ట బఫర్ ఆక్రమించి ప్రహరీగోడ కట్టడం..! పెద్దచెరువు కట్టుకాలువ (సర్వే నెంబర్ 756)పై 12 డూప్లెక్స్‌లు..!తాజాగా త్రిపుర ల్యాండ్‌మార్క్-4, 5 లో కోమటి కుంట చెరువు ఆక్రమణ..! వెంచర్‌కి వెళ్ళడానికి గ్రేవియార్డ్ స్థలం,ఒక చెరువు స్థలంతో పాటు, సర్వే నెం.200/1 ప్రభుత్వ భూమిని కలిపి 40 ఫీట్ల సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారు.. దీంతో పత్రికల్లో వార్తలు వచ్చిన వెంటనే సోమవారం కూల్చేశారు..

## హైకోర్టు కేసులో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుపై చర్యలేవి..

అధికారుల చేతిలో అధికారం ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలను కబ్జాదారులకు అప్పగించే ప్రక్రియను మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేశారా..? అనిపిస్తుంది.. అధికారుల తీరుచూస్తే భారీ మొత్తంలో ముడుపులు దండుకున్నట్లు వారి వ్యవహార శైలి సూచిస్తుంది..? జిల్లా కలెక్టర్ కూడా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది..!! ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారడంలేదని తీవ్ర విమర్శలు నిత్యం సోషల్ మీడియాలో చూస్తున్నదే.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి గత ఇరవై ఏళ్ళుగా హైకోర్టు పరిధిలోనే ఉంది.. 2001లో రెవెన్యూ ఎన్‌ఓసికి వెళ్ళిన అక్రమార్కులకు చుక్కెదురై హైకోర్టును ఆశ్రయించారు.. ఆతర్వాత 2009 సెప్టెంబర్ 9న హైకోర్టు డైరెక్షన్‌తో, అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ 227 మొత్తం 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమిగా ప్రొసీడింగ్ జారీచేశారు.. ఆతర్వాత 2010 లో మళ్ళీ కబ్జాదారులు కోర్టుకెళ్ళి నిర్మాణాలను కూల్చి వేయకుండా 2011లో స్టేటస్‌కో (యధాస్థితి ని) కొనసాగించాలని హైకోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.

## రూ.60 లక్షలు మంజూరు చేస్తూ సీసీరోడ్డుకి కలెక్టర్ ప్రొసీడింగ్..

అప్పటి నుండి కబ్జాదారులు, అధికారులను మేనేజ్ చేస్తూ ఒకటి ఒకటిగా నిర్మాణలు చేపడుతూ విస్తరిస్తూ వస్తున్నారు.. ఈవిషయం తెలిసినప్పటికీ, 227 ప్రభుత్వ భూమి ఒక్కో తహశీల్దార్ హయాంలో ఒక్కోవిధంగా కబ్జాలకు గురవుతుంది.. అదేంటో చూద్దా.. తహశీల్దార్ పద్మప్రియ హయాంలో 2022 జనవరి నుండి రెవెన్యూ అధికారులే ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారు.. ఈవిషయంపై పెన్ పవర్ దినపత్రికలో పలుమార్లు వార్తా కథనాలు ప్రచురించినా పట్టించుకోలేదు.. ఆతర్వాత తహశీల్దార్ టి.సుచరిత హయాంలో 2023 సెప్టెంబర్ నెలలో కొద్దిగా (11.20) ఎకరాలు ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేసి బదిలీపై వెళ్ళారు.. ఆతర్వాత తహశీల్దార్ మతీన్ బాధ్యతలు చేపట్టారు.. 2024 జనవరి 8న సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ కోర్టు ఆర్డర్‌ల పేరుతో మేడ్చల్ జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో సబ్ రిజిస్టార్‌తో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగింది.. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌లపై మళ్ళీ పెన్ పవర్ దినపత్రికలో వరుస కథనాలు వచ్చినప్పటికీ.. మొక్కుబడిగా 2024 జూన్ 28న జిల్లా రిజిస్టార్‌కి లేఖను పంపించారు.. రిజిస్ట్రేషన్‌లు నిలిపి వేయడానికి అయినా ఆగష్టు, సెప్టెంబర్ నెలలోనూ రిజిస్ట్రేషన్‌లు యధావిధిగా కొనసాగుతున్నాయి..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో మొన్ననే పెట్టిన కమాన్‌పై రెవెన్యూ జాలీ..







బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు పనులు చేసిన నాటి ఫోటో..

# వాసవి కన్‌స్ట్రక్షన్...
# అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

## బాచుపల్లి కోమటికుంట కబ్జాలపై బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..




బీజేపీ నేత ఆకుల సతీష్ ముదిరాజ్..

- కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో 8, 9, బ్లాక్‌లు హైరైజ్ టవర్‌లు..
- చెరువులోని వాసవి స్థలానికి బదులు..! వేరేచోట భూమిని కేటాయించడం చట్టరీత్యా చెల్లదు..
- ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ కలిపి ఎకరం స్థలం బదిలీకి అనుమతిస్తూ కలెక్టర్‌కి ఇరిగేషన్ ఈఈ లేఖ..
- ఎక్స్‌చేంజ్ చేసే అధికారం కలెక్టర్‌కి గాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని లేదని సతీష్ వాదన..
- జిల్లా కలెక్టర్ హైకోర్టుకి సరైన కౌంటర్ దాఖలు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి సతీష్ ఫిర్యాదు.





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 7:** చెరువు ఎఫ్‌టిఎల్ స్థలానికి బదులు ఎక్స్‌చేంజ్ కింద మరోచోట స్థలాన్ని కేటాయించే అధికారం జిల్లా కలెక్టర్‌కు గాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని లేదని నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.. బాచుపల్లి వాసవి కన్‌స్ట్రక్షన్, కోమటి కుంట ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వచ్చిన 8, 9 బ్లాక్‌ల చెరువు స్థలానికి బదులుగా వేరే భూమి ఇవ్వడానికి చట్ట ప్రకారం చెల్లదని సతీ ఆరోపించారు.. గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే (25-4-2023 అండ్ 21-9-2023) తేదీలలో నిర్వహించారని, ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ మొత్తం కలిపి, ఎకరం స్థలాన్ని బదిలీ కింద అనుమతిస్తూ కలెక్టర్‌కి ఇరిగేషన్ ఈఈ ఇచ్చిన లెటర్ (LP/1823/2023 dt 21-12-2023) కీలకంగా మారిందని..! చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ ఎక్స్‌చేంజ్ కింద బదిలీ చేసే అధికారం కలెక్టర్‌లకు, రాష్ట్ర ప్రభుత్వానికి లేదని సతీష్ అన్నారు.. మరోవైపు హెచ్ఎండిఏ అధికారులు వాసవి కన్‌స్ట్రక్షన్‌కి అనుకూలంగా 24-7-2024 ఉత్తర్వులు ఇవ్వడం పై హైడ్రా కమీషనర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. వాసవి కన్‌స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం మరోసారి హైకోర్టును ఆశ్రయించి స్టే పొందడంపై (wP:24418/2024) తక్షణమే మేడ్చల్ జిల్లా కలెక్టర్ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ మార్చే ఉత్తర్వులను రద్దు చేయాలని..! హైకోర్టుకి సరైన కౌంటర్ నమోదు చేయాలని, చెరువు ఆక్రమించుకొని నిర్మించిన 8, 9, బ్లాక్‌ల నిర్మాణాలను కూల్చివేసి, బాచుపల్లి కోమటికుంట చెరువును కాపాడాలని ఫిర్యాదు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు..



బాచుపల్లి కోమటి కుంటలో వాసవి కన్‌స్ట్రక్షన్.. హైరైజ్ టవర్‌లు..

# గోగులపాటి కృష్ణమోహన్‌కి సన్మానం..

## పుస్తక పరిచయ కార్యక్రమం సిద్దిపేటలో వ్యాసమహర్షి యోగా సెంటర్‌లో..





గోగులపాటి కృష్ణమోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం..

**సిద్దిపేట్, పెన్ పవర్, అక్టోబర్ 7:** యువ అవధాని, పద్య సారస్వత పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు అవుసుల భానుప్రకాశ్ రచించిన ట్రెండింగ్ పద్యాలు పుస్తక పరిచయ కార్యక్రమంపై సిద్దిపేటలో వ్యాసమహర్షి యోగా సెంటర్‌లో సోమవారం సత్కరించారు.. ఈ కార్యక్రమానికి నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పద్యమనేది సరళమైన పదాలతో రాసినపుడే ప్రజల్లోకి చేరుతాయని అన్నారు. యువావధాని అవుసుల భానుప్రకాశ్ ట్రెండింగ్ పద్యాల పేరుతో ఆంగ్ల పదాలను తెలుగు పదాలతో సంధి చేస్తూ నేటి యువతకు అవసరమైన పద్యాలను చక్కగా అందజేశారని అన్నారు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరికి చేరేలా కవులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత అవుసుల భానుప్రకాశ్ మాట్లాడుతూ నేటి యువత పలురకాలుగా వ్యసనాలకు బానిసలై దారి తప్పుతున్నారని, వారికి అవగాహన కల్పించేందుకు సులభ పదాలతో ఆంగ్ల పదాలను ఇమిడ్చి పద్యాలను ట్రెండింగ్ పద్యాలు పేరుతో పుస్తకం ముద్రించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వరుకోలు లక్ష్మయ్య సభాధ్యక్షత వహించి పుస్తకంలోని పలు పద్యాలను రాగయుక్తంగా ఆలపించగా.. ప్రముఖ కవయిత్రి, సమీక్షా సమ్రాజ్ఞి సరస్వతి రామశర్మ చక్కగా పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో బాలసాహిత్య కవి ఉండ్రాళ్ళ రాజేశం, రాజ్ కుమార్ బస్వ, ఐత చంద్రయ్య, ఎన్నవెల్లి



రాజమౌళి, సీనియర్ జర్నలిస్టు కొమరవెల్లి అంజయ్య, తిరుమల కాంతి కృష్ణ, ఎడ్ల లక్ష్మి ప్రభృతులు సింగీతం నరసింహారావు, దాసరి శాంతకుమారి, పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.... ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

**సంగారెడ్డి పెన్ పవర్:** తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా గణేశ్ పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కర్ణాటక ఆర్టీసీ బస్సు ఓ బైక్ ను ఢీకొన్న ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. మృతి చెందిన నలుగురు ఒకే కుటుంబానికి చెందినవారు. మృతులను సిద్ధరామప్ప (71), జగన్నాథ్ (41), రేణుక (36), వినయ్ (15)గా గుర్తించారు.

వీరంతా పొలానికి బైక్ పై వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించడంతో, వారి స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చు

**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యార్థులు ఇష్టపడి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తారని రాష్ట్ర డి.ఎం.ఇ., ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్శిటి వి.సి. , కాకినాడ రంగ రాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా?నరసింహ్మం పేర్కొన్నారు.కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో కళాశాల 66వ వార్షిక దినోత్సవాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ డా,, ఎ. విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా డీ.ఎం.ఈ.తో పాటు కాకినాడ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా,, లావణ్యకుమారి, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా,, హేమలతాదేవి, విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డా,, బి. దేవీమాధవి, స్నేహ ఆసుపత్రి ఎండీ డా,, కె.రామ స్వరూప్ జవహర్ హాజరయ్యారు. తొలుత వైస్ ప్రిన్సిపల్ డా. ఎ. విష్ణువర్ధన్ కళాశాల వార్షిక నివేదిక వివరించారు. 2023-24 బ్యాచ్కు చెందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలు, , బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. కళాశాల విద్యార్థులకు, వైద్య నిపుణులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. బ్యాచ్ విజేతలుగా అనిరుద్, పార్వతిలకు పతకాలు, అందజేశారు. డీఎంఈ మాట్లాడుతూ కళాశాల హౌస్



సర్జన్లు డా,, ఎ. సాయి అనిరుధ్, డా,, పార్వతి బ్యాచ్ విజేతలుగా నిలిచారన్నారు. సాయి అనిరుధ్ 9, పార్వతి 7 బంగారు పతకాలు సాధించారన్నారు.

కళాశాల బయట ఏర్పాటు చేసిన ఫొటోఫ్రేమ్లో విద్యార్థులు స్వీయచిత్రాలు. తీసుకుని సందడి చేశారు. బంగారు పతకాలు, ధ్రువపత్రాలు సాధించిన విద్యార్థులు, తల్లిదం డ్రులు కలిసి అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో ఫోరెన్సిక్ హెచ్ వోడీ ఉమామహేశ్వర రావు, జనరల్ సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.శైలజ, వైద్యనిపుణులు తదితరులు పాల్గొ న్నారు. విద్యార్థుల సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమీక్ష

## హాజరయిన మంత్రి పొన్నం



హైదరాబాద్ పెన్ పవర్:బంజారాహిల్స్ కొమురంభీమ్ భవన్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి,గురుకుల సెక్రటరీ సైదులు , ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , టాడి టాపర్ కార్పొరేషన్ ఎండీ ఉదయ్ కుమార్, డిబిసిడివొస్, ఏడిబిసిడివొస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ ,హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ లో కింది స్థాయి పై వరకు అధికారుల పనితీరు పై సమీక్ష జరిపారు. గురుకుల తాజా పరిస్థితి పై ఆరా తీసారు.క్షేత్ర స్థాయిలో హాస్టల్ ,గురుకుల లు ఎదుర్కుంటున్న సమస్యల పై మంత్రి అడిగి తెలుసుకున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కింది స్థాయి నుండి పై వరకు ఉన్న అధికారులు బీసీ సంక్షేమ శాఖ గౌరవాన్ని కాపాడాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన లో విద్యా కు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుంది. ఇప్పటికే పాఠశాలల్లో 1100 కోట్లతో 25 వేల స్కూల్ లకు మౌలిక సదుపాయాలు కల్పించాం. గత 10 సంవత్సరాలుగా బదిలీలు , ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టామని అన్నారు. ప్రతి స్కూల్ కి ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు కల్పిస్తున్నాం. శానిటేషన్ కి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుంది. గత దశాబ్ద కాలంగా నిరుత్సాహం లో ఉన్న మోడల్ స్కూల్ టీచర్లకు కూడా బదిలీలు చేపట్టాం. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూల్ లో 9 వేల నియామకాలు చేపట్టామని అన్నారు. కొత్తగా నియామకాలు అయినా వారిని కూడా ఎలాంటి పైరవీ లేకుండా బదిలీలకు అవకాశం ఇవ్వడం లేదు. నిన్ననే డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ కాంప్లెక్స్ భవనాల నమూనా విడుదల చేశారు. ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉన్న మాదిరి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఈ నెల 11 న శంఖు స్థాపన చేసుకుంటున్నాం. ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాలకు 5 వేల కోట్లు కేటాయించడం జరిగింది. గురుకుల పాఠశాలలకి రావడానికి పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. గురుకులల్లో స్పోర్ట్స్ ,కల్చరల్ యాక్టివిటీస్ పెంచాలి. మీ దగ్గర నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. అధికారుల పనితీరు మెరుగుపడాలి. రాష్ట్రంలో గురుకులాల్లో 98 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. 326 గురుకుల పాఠశాలల్లో 21 మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి.. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దసరా లోపు వాటి 50 శాతం అద్దెలు చెల్లిస్తాం.. వెంటెన్ మౌలిక సదుపాయాలు కల్పించేలా యాజమానుల తో మాట్లాడాలి . గురుకులాల్లో చెత్త ,గడ్డి లేకుండా ఉండడానికి ఉపాధి హామీ ద్వారా శు భ్రపరచాలనీ కలెక్టర్ లకు ఆదేశాలు ఇచ్చాం. క్షేత్ర స్థాయిలో మీరు ఎదుర్కుంటున్న సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధ్యాపకులు నిరంతరం శ్రమిస్తున్నారను పేరు తెచ్చుకోవాలి. ఈనెల 9 వ తేదిన డీఎస్సీ ద్వారా ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇస్తున్నామని అన్నారు.

# పరకాలలో నిషేధిత గుట్కాల అమ్మకాలు

హైదరాబాద్ పెన్ పవర్:ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి అవసరమని వివేకానందుడు చెప్పిన మాటలు స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుట్కాలను నిషేధించి యువతను సత్ప్రవర్తన కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో చేపట్టిన చర్యలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. పరకాల డివిజన్లో నిషేధిత గుట్కాలతో పాటు గంజాయి లాంటి మత్తు పదార్థాలు యువతను పీల్చుకుచేస్తున్నాయి. ఐనా ఇవేమీ పట్టనట్లు పోలీసులు మామూళ్ల మత్తులో తూలుతున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు యువకులు పరకాలను కేంద్రాన్ని చేసుకొని గంజాయి విక్రయాలు జరుపుతున్న యువకులను టాస్క్ పోర్ట్ పోలీసులు వలపన్ని పట్టుకొని కేసులు నమోదు చేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇవేమీ పట్టించుకోని కొందరు వ్యాపారస్తులు పరకాల పట్టణంలో నిషేధిత గుట్కాలు అంబర్ ప్యాకెట్లు జంకు బొంకు లేకుండా అమ్మడం జరుపడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పరకాల పట్టణంలోని కొందరు షాపుల యజమానులు తోరణాలు కట్టి అమ్మడం ఇక్కడ సర్వసాధారణంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరకాల అంటేనే అక్రమ వ్యాపారాలకు అడ్డా అన్న నానుడి ప్రజల్లో వినిపిస్తుంది. అమ్మేవారు కొనేవారు ఎక్కువగా ఉండడంతో నిషేధిత గుట్కాల వ్యాపారం పరకాల




పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న రీతిలో కొనసాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీసులు ఇతర విభాగాలకు చెందిన అధికారులు గుట్కాల నియంత్రణను పట్టించుకోకపోవడంపై ప్రజల్లో పలు రకాలై పుకార్లు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు పోలీసులు కేసులు పెట్టినప్పటికీ వ్యాపారస్తులు ఇవేమీ పట్టించుకోనట్లు వ్యాపారాన్ని కొనసాగించడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా పరకాలలో జోరుగా సాగుతున్న నిషేధిత గుట్కాల వ్యాపారం పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించి యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వామపక్ష తీవ్రవాదం భేటీ హాజరయిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: ఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఒచిఇ) రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వశేషాద్రి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ వి.శివధర్ రెడ్డి,ఎస్ ఐ బీ ఐజీ బి.సుమతి తదితరులు హాజరయ్యారు.

## కోతుల దాడిలో బాలుడికి గాయాలు

హైదరాబాద్ పెన్ పవర్:శివంపేట మంగలం పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో పదేళ్ల బాలుడిపై కోతులు దాడి చేసాయి. ఇంట్లో భోజనం చేస్తుండగా ఒక్కసారిగా మధుకర్ పై వానరాలు దాడి చేసాయి. ఘటనలో బాలుడి చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

## గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం.. వొడితల ప్రణవ్ బాబు....

### ప్రతి గ్రామానికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

### హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్..



హైదరాబాద్ పెన్ పవర్:హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి నా లక్ష్యమని, ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, అన్నారు జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి కి మకర తోరణం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సెంటిమెంట్ గా ఇక్కడి ఆంజనేయస్వామి దర్శనము చేసుకొని ప్రచారం ప్రారంభించడం జరిగిందని, నాగారం గ్రామంలో గల ఆంజనేయస్వామి చాలా పవర్ ఫుల్ దేవుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడటంతో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలు బాగా పండాలని కోరుకుంటున్నానని , అదేవిధంగా వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు చేరేలా చేస్తానని హామీ ఇచ్చారు.

# సెక్రటేరియట్ ఎఫ్‌టీఎల్‌లో ఉంటే లేని ఇబ్బంది.. పేదల ఇండ్లు ఉంటే ఏంటి?

**ప్రభుత్వంపై అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నల వర్షం**

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

## ప్రశ్నించే గొంతుకతో పరిష్కారం చూపే మార్గదర్శకుడిలా పనిచేస్తా...!

**హైదరాబాద్ పెన్ పవర్::** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని లోటస్పాండ్ పాఠశాలలో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పక్షాన గుజ్జ తిరుపతిరావు, ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ 2021 లోపు డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు అందరూ ముందుగా ఓటర్ నమోదు చేసుకోవాలని, అలాగే గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో కృషి చేస్తున్న నాకు మీరంతా సపోర్ట్ చేయాలని, నన్ను గెలిపించినట్లయితే నిరుద్యోగుల పక్షాన తెలంగాణలో ప్రతి జిల్లాలో ఉచిత కోచింగ్ సెంటర్లు ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని, ప్రశ్నించే గొంతుకతో పాటు నిరుద్యోగుల పక్షాన పరిష్కారం చూపే మార్గదర్శకుడిని అవుతానని, రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సేవా దృక్పథంతో ముఖ్యంగా విద్యావంతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని, నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులందరూ నా యొక్క అభ్యర్థిత్వాన్ని సపోర్ట్ చేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల అధినేతలు డా.పుల్లూరి సంపత్ రావు, మహమ్మద్ అంకూస్, మహమ్మద్ రహమాన్, కొండ విజయ్, జమ్మికుంట పరిసర ప్రాంత పట్టభద్రులు పాల్గొన్నారు..

## పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆరిఫ్



**పెద్దపల్లి పెన్ పవర్::** పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ మస్రత్, ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులుగా అజయ్, జాయింట్ సెక్రటరీగా చంద్రబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ వ్యాన్ ఓనర్స్ కు సమస్యల రాకుండా చర్యలు చేపట్టడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాడుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి పలువురు పూలమాలలు వేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇజ్రాయిల్ దాడులపై వామపక్షాల నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా విశాఖలో వామపక్షాలు నిరసనకు దిగాయి. దాడులను అరికట్టెల భారత ప్రభుత్వం చొరవ చూపించాలని కోరుతూ కొనసాగిన ర్యాలీలో సిపిఎం, సిపిఐ నేతలు పాల్గొని దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇజ్రాయెల్ మారణకాండపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు మండిపడ్డారు.రఫా నగరం లోని దాడులు చేసి వందలాది మంది ప్రాణాలు పోవడానికి కారణమయ్యారని దుమ్మెత్తి పోశారు. ఇజ్రాయెల్ మారణకాం డను మోడీ ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొ డుతూ మోడీ పబ్బం గడుపుకుం టున్నారని, తక్షణమే భారత ప్రభుత్వం స్పందించాలని కోరారు.

## 700 బిలియన్ డాలర్ల చేరిన భారత విదేశీ మారక ద్రవ్య నిల్వలు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు**



**హైదరాబాద్ పెన్ పవర్:**పిడుగురాళ్ల దేశ చరిత్రలోనే మొదటిసారిగా భారతదేశము యొక్క విదేశీ మారక ద్రవ్య నిల్వలు 700 బిలియన్ డాలర్లు చేరటం భారత ఆర్థిక వ్యవస్థకు శుభ పరిమాణం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, వరుసగా ఏడు వారాల పెరుగుదల అనంతరం 12.588 మిలియన్ డాలర్లకు విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎగబాకినయి అన్నారు.

చైనా,జపాన్,స్విట్జర్లాండ్ తర్వాత ప్రపంచంలోనే భారతదేశం ఈ ఘనతను సాధించటం భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ బలిష్టతకు,ఆర్థిక వ్యవస్థ నిలకడకు నిదర్శనం అన్నారు.

ప్రపంచ ఆర్థిక రంగానికి భారతదేశం పెద్దన్న పాత్రను పోషిస్తుంది ఎలాంటి సందేహం లేదు.

ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరించినటువంటి విదేశాంగ విధానం వలనే దేశం ఇంతటి ఘనతను సాధించింది అని ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పిడుగురాళ్ళ ప్రధాన కార్యదర్శి ఆతులూరి రాము, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైకులో పాము?

**మహబూబాబాద్ పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎదళ్ళ పెల్లి గ్రామానికి చెందిన ఎల్ది వీరన్న గౌడ్... వృత్తిరీత్యా కల్లు గీతా కార్మికుడు. నిత్యం తనకున్న హోండా సిడి 100 ద్విచక్ర వాహనంపై కళ్ళు గీసేందుకు కళ్ళు మండపం సమీపంలో గల చెట్ల వద్దకెళ్లి కళ్ళు గీసి అక్కడే విక్రయించి ఇంటికి చేరుకుంటాడు. రోజువారి లాగానే ఈరోజు కూడా చక్ర వాహనంపై తాడిచెట్ల వద్దకు వెళ్లిన వీరన్న తన చేతిలో ఉన్న కళ్ళు సీసాను ద్విచక్ర వాహనం సీటు పక్కన ఉన్న కొండికి కలిగిస్తుండగా... సీటు కింద పాము కనిపించింది... భయాందోళనకు గురైన వీరన్న గ్రామానికి చేరుకొని. మెకానికల్ తీసుకొని తన వాహనం వద్దకు చేరుకున్నాడు. తనతో వెళ్లిన మెకానిక్ సీటుకు రెండు వైపులా ఉన్న రెండు ప్లేట్లు తొలగించాడు. సీటును కదిలించగా అందులో నుండి ప్రమాదకరమైనటువంటి విష సర్పం బయటికి వచ్చింది. దీంతో అక్కడున్నవారు కర్రతో కొట్టి పామును చంపారు. పామును పరిశీలించగా అది పొడుగాటి కట్లపాముగా గుర్తించారు. పాము ద్విచక్ర వాహనం సేటు కింది నుండి బయటికి రావడంతో వీరన్న ఊపిరి పీల్చుకున్నాడు.

## అంతరిక్ష కేంద్రం నుంచి ఓటును వినియోగించుకోనున్న సునీత విలియమ్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** నాసా ఆస్ట్రోనాట్ సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి వినియోగించుకోనున్నారు.బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్ మిషన్ ద్వారా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే తిరుగు ప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం తలెత్తటంతో వ్యోమగాములు అంతరక్షింలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో వారు స్పేస్ నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు.ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కమాండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె భూ ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్ల పైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది.

## భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్::** బాల నగర్ పోలిస్ స్టేషన్ పరిధి లో నిర్మాణం లో ఉన్న భవనం పై నుండి ప్రమాద శాత్తు కింద పడి భవన నిర్మాణ కార్మికుడు కమలేష్ మేశ్రం(45) మృతి చెందాడు. మధ్య ప్రదేశ్ రాష్ట్రం బాలకోట్ జిల్లా కు చెందిన కమలేశ్ మేశ్రాం గత కొంత కాలంగా హైదారాబాద్,చింతల్ లో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కు మధ్య సోషల్ మీడియా వేదికగా మొదలైన వార్ ఇప్పటికీ కొనసాగుతోంది. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రకాష్ రాజ్ తప్పు పడుతూ వరుస ట్వీట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్‌పై ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ ఫుట్‌బాల్ లాంటివారు. ఆయనను ఎవరైనా ఉపయోగించుకుంటారు. పవన్ చెబుతున్నట్లు సనాతన ధర్మం, హిందూ మతం ప్రమాదంలో లేవు. కేవలం బీజేపీ మాత్రమే ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా వివిధ చిత్రాల్లో వేర్వేరు పాత్రలు పోషిస్తారన్నారు. పాలిటిక్స్ అలా కాదని, ఓ స్థిరమైన ఆలోచన ఉంటే బాగుంటుందని హితవు పలికారు.అంతకుముందు.. ఎంజీఆర్‌పై పవన్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన ప్రకాశ్ రాజ్.. ఉన్నట్టుండీ ఎంజీఆర్‌పై ఎందుకింత ప్రేమో అంటూ సెటైర్ వేశారు. 'ఉన్నట్టుండి ఎంజీఆర్‌పై ఎందికింత ప్రేమో.. పైనుంచి ఆదేశాలు అందాయా.. జస్ట్ ఆస్కింగ్' అంటూ ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే.

# అర్చకుడిపై దాడిని ఖండించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్యవేదిక




**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్ నగరంలోని గిర్మాజీపేట గోవిందరాజస్వామి అర్చకుడు వరయోగుల మురళీకృష్ణ స్వామిపై జరిగిన దాడిని ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక తీవ్రంగా ఖండించింది. కొందరు రాజకీయనాయకులు కొంతకాలంగా ఆలయభూములను అన్యాక్రాంతం చేసేందుకు అర్చకులపై దాడులకు తెగబడతున్నారని సమైఖ్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. అనువంశికంగా వస్తున్న ఆలయాల్లో అర్చకులుగా వారే కొనసాగాలని పేర్కొంది. అర్చకుడిపై దాడిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సునీల్ ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమైఖ్యవేదిక డిమాండ్ చేసింది. దాడి జరిగిన ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తోమాల కొండస్వామి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం
జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవ్ కుమార్, కోశాధికారి తోమాల వేణు తదితరులు పాల్గొని అర్చకుడు వరయోగుల మురళీకృష్ణస్వామిపై దాడిని ఖండించారు. ఆలయంలో అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని మాత్రమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. నూతనంగా కొంతమంది అర్చకులను నియమించి వారితోనే చేయించాలని చేస్తున్న కుట్రలను నిలిపివేయాలన్నారు. అనాదిగా దేవుడిని నమ్ముకుని నిత్యదీపారాధన చేస్తున్న అర్చకుల పొట్ట కొట్టొద్దన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారి ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం పట్ల సమైఖ్యవేదిక సభ్యులు మండిపడ్డారు. అర్చకుడిపై దాడి చేయడమంటే భగవంతునిపై దాడిచేయడమేనన్నారు. స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీసులు సైతం అర్చకులు అందజేసిన ఫిర్యాదుపై స్పందించి సదరు నాయకుడిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొంతకాలంగా తెలంగాణలోని అనువంశిక ఆలయాల్లో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇందుకోసం ఆక్రమణదారులు ఎంతటికైనా తెగిడిస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై కఠినంగా చర్యలుతీసుకుంటేనే మరో చోట ఇలాంటి ఘటనలు జరగవని తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయభూములను కూడా కాపాడాలని కోరారు.

**మంత్రి కొండాసురేఖ దృష్టికి....**

ఈ ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారిని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. అదే విధంగా తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో అర్చకులకు భద్రత కల్పించాలని కోరుతామని చెప్పారు. అనువంశికంగా వచ్చే ఆలయాలభూముల జోలికి వచ్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖగారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక వెల్లడించింది.

# విద్యుత్ షాక్ తో ఇద్దరు మృతి ..నలుగురికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .స్థానికుల వివరాలు ప్రకారం గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో శ్రీనివాస్ లాజిస్టిక్ గోదాన్లో కంపెనీ షిఫ్టింగ్ కోసం విష్ణు ఎంటర్ప్రైజెస్ చెందిన 6 మంది కార్మికులు ఉపాధికి వచ్చారు.సోమవారం మధ్యాహ్నం
పనిచేస్తుండగా కదిలే నిచ్చెన 11కేవీ వైర్ కు తగిలింది. దీంతో పనిచేస్తున్న కార్మికులు ఇద్దరు గుడు బైట(26),పువా మంజహి (25) అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురిని గాయాలయ్యాయి . గాయాలైన వారిని చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న సీఎంఆర్ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మేడ్చల్ సిఐ సత్యనారాయణ తెలిపారు.

## పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్వోసీ మంజూరు

**హైదరాబాద్ పెన్ పవర్:**బిఅనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నందవరం గ్రామానికి చెందిన బోయ రవితేజకు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. బెంగళూరులోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మిగనూరు మండలం ముగతిపేటకు చెందిన హరికృష్ణ కి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజురైన రూ.3.50 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు అయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రబాబు ఇంటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఏపి సీఎం చంద్రబాబు నివాసానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సోమవారం వచ్చారు. మల్లారెడ్డి మీడియాతో మాట్లాడేందుకు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి నిరాకరించారు. .కేవలం తన మనమరాలు శుభలేఖ ఈయడానికి వచ్చానని మల్లారెడ్డి అన్నారు.

## పాల ప్యాకెట్ల దొంగ తనం




**హైదరాబాద్:** డైరీ ముందున్న పాల ప్యాకెట్లను ఒక వ్యక్తి ప్రతి రోజు దొంగతనము చేస్తున్నా డు. పాల ప్యా కెట్లు మాయం అవుతున్నట్టు గుర్తించిన యాజమాని సీసీ కెమెరా తో నిఘా పెట్టగా వ్యక్తి నిర్వాకం బయట పడింది. మేడ్చల్ పట్టణం లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉన్న నందిని డైరీ ముందు నుంచి గుర్తు తెలియని వ్యక్తి గత కొన్ని రోజులుగా చేతికి అందిన కాడికి పట్టుకొని వెళ్తున్నాడు. దొంగ తన ము చేస్తున్న వ్యక్తి వ్యవహారం సీసీ కెమెరా లో రికార్డు ఆయింది.

## ఇసుక అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**పల్నాడు జిల్లా ఎస్పీ కె. శ్రీనివాసరావు వెల్లడి**

**హైదరాబాద్ పెన్ పవర్:**పల్నాడు జిల్లాలో ఇసుక అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6029 నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ఇసుక అక్రమాలు అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇసుక కొరత పుకార్లు నమ్మవద్దని తెలిపారు. జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా అక్రమాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు

## మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**హైదరాబాద్ పెన్ పవర్:** మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక సీతారాముల దేవాలయం నందు శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజున మహాచండి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఐదవరోజు నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారిని చక్కగా పూలతో అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తాదులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. గ్రామంలోని భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వారు తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరేష్,శ్రీ దుర్గా దేవి కమిటీ నిర్వాహకులు హోటల్ రామాంజి,వడ్డే బ్రహ్మయ్య,మోహన్, మాభాష,ఇమ్రాన్,నభి,శ్రీకాంత్,ఆకుల లక్ష్మీనారాయణ,గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పునరావృతం కాకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులను పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నవంబర్ 2 నుంచి అయోధ్య లో శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహాయాగం

**హైదరాబాద్ పెన్ పవర్:** విశ్వమంతట శాంతి నెలకొనాలని కాంక్షిస్తూ పవిత్ర అయోధ్య నగరంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 28 వరకు శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహా యాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు మాజీ టీటీడీ ఈ ఓ ఎల్వి సుబ్రమణ్యం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మహా యాగానికి సంబంధించిన బ్రోచర్ ను సత్యమూర్తి, వెంకటేశ్వరరాజు, మూర్తి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామాక్షి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో 57 రోజులపాటు యాగాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 900 మంది వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ యాగం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. భక్తి శ్రద్ధలతో కొనసాగనున్న మహా యాగం సందర్భంగా ప్రతినిత్యం పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. 14 నిత్య హోమాలు 2 యాగాలు ప్రత్యేకంగా కొనసాగుతాయని అన్నారు.

# 'హైడ్రా' చట్ట బద్ధత పై ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం

**హైదరాబాద్ పెన్ పవర్:**



చెరువులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం "హైడ్రా" ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, దానికి చట్ట బద్ధత కోసం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ ను గవర్నర్ ఏమోదించడంపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" హర్షం వ్యక్తం చేసింది. గవర్నర్ లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేసి ఆర్డినేన్స్ ఆమోదం నేపథ్యంలో కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం బాగ్ లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా పర్యావరణ ఉద్యమకారులు, ప్రేమికులు ఆశించిన చెరువుల సంరక్షణకు రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా తీసుకురావడం అత్యంత సంతోషకరమన్నారు. మానవ జీవనాన్ని నిర్దేశించే ప్రకృతి చెరువుల దురాక్రమణతో మనుగడ కోల్పోయే ప్రమాదం నెలకొందన్నారు. దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ఆపే ప్రయత్నం చేస్తుంటే కొందరు రాజకీయ ప్రేరేపితులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. చెరువులు కాపాడు కోవాల్సిన బాధ్యత ఒక్క అధికార పార్టీది మాత్రమే కాదన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసం హైడ్రా ను అడ్డుకోవద్దని, హైడ్రా కూల్చివేతల కారణంగా నిజమైన పేదలు, బాధితులు ఉంటే వారికోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రంగయ్య హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క మూసీ నిర్వాసిత కుటుంబానికి కూడా ఇబ్బంది రానీయమన్న హామీ ని పార్టీలు, హైడ్రా వ్యతిరేకులు గుర్తించాలన్నారు. హైదరాబాద్ మహా నగర కళ్యాణం కోసం అందివచ్చిన హైడ్రా రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణలో కీలకం కానుందని ఆయన పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ, చెరువుల ప్రక్షాళన మహానగరాన్ని కాలుష్యానికి దూరంగా ప్రపంచ నగర వరుసలో తొలి స్థానంలో నిలబెట్టే అవకాశాన్ని హైడ్రా వ్యతిరేకులు మరువద్దని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యవస్థ మనుగడ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ "హైడ్రా" వ్యవస్థ ఒక అద్భుతంగా కౌన్సిల్ అధ్యక్షులు అభివర్ణించారు. కొందరి వ్యాపారం కోసం జరుగుతున్న పర్యావరణాన్ని నాశనాన్ని ఇక నైనా ఆపక పోతే భావితరాలు క్షమించవని, ఆ భావితరాల్లో మన వారసులు కూడా ఉంటారన్న నిజాన్ని మరువద్దని ఏ ఒక్కరూ మరువరాదని కోరారు. అంతేగాకుండా ప్రభుత్వం మూసీ నది సుందరీకరణలో మూసి ఒడ్డున నగర విద్యార్థులకు కావలసిన ఆటస్థలాలు, సామాన్య జనం సేద తీరేందుకు అవసరమైన పార్కులు తగిన స్థాయిలో కేటాయింపు జరపాల్సిన అవసరాన్ని మరువకూడదని సర్కార్ కు ఈ సందర్భంగా రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# ఉచితంగానే ఇసుక సరఫరా

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వ విధానా లకు, ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని ప్రజలకు ఉచితంగానే ఇసుక సరఫరా చేస్తున్నామని, రవాణా, ఆపరేషనల్ ఛార్జెస్ తప్ప ఎలాంటి రుసుము విధించటం లేద ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. పాలసీకి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా, అక్రమా లకు, అవకతవకలకు ఎవరు పాల్ప డినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజల అవసరాల మేరకు రోజువారీ డిమాండ్ కు అనుగుణంగా 3,000 టన్నుల ఇసుకను పక్క జిల్లాల నుంచి తెప్పించేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ఆన్లైన్ బుకింగ్ ప్రక్రియ, రీచ్ లు ఇతర అంశాలపై కలెక్టరేట్ వీసీ హాలులో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి, జాయిం ట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సెప్టెంబర్ 20 నుంచి అన్ని సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఇసుక ఆన్లైన్ బుకింగ్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా ఇప్పటి వరకు 442 బుకింగ్ లు జరగ్గా.. 357 బుకింగులకు 7,000 టన్నుల ఇసుక సరఫరా చేశామని వివరించారు. బల్క్ ఆర్డర్లు 103 జరగ్గా సాంకేతిక కారణాలతో ఇవ్వలేదని.. వారందరికీ రెండు, మూడు రోజుల్లో ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. జిల్లాలో డిమాండ్ మేరకు ఇసుక అందజేసేందుకు చర్యలు తీసుకున్నామని.. ఈస్ట్ గోదావరి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను అనుసం ధానం చేశామని వెల్లడించారు.



## రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నదుండగులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ జిల్లాలో మరో ఘటన చోటుచేసుకున్నది. ఖీరూన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రఘురాజ్ సింగ్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఇసుకను పోశారు. అయితే ఇసుక కుప్పను చూసిన లోకో పైలట్.. రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై నుంచి దానిని తొలగించిన తర్వాత రైలు అక్కడి నుంచి వెళ్లిపోయింది. డంపర్ నుంచి రైల్వే ట్రాక్‌పై ఇసుక పోశారని ఖీరోన్ ఎస్‌హెచ్‌వో దేవేంద్ర భడోరియా చెప్పారు. దానిని తొలగించిన తరువాత రైలు ముందుకు సాగిందన్నారు. స్థానికంగా రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా మట్టిని రవాణా చేసే పని రాత్రిపూట జరుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఓ డ్రైవర్ డంపర్ నుంచి ఇసును రైల్వే ట్రాక్‌పై పోసి అక్కడి నుంచి పరారయ్యాడని చెప్పారు. అది జరిగిన కొద్దిసేపటి తర్వాత రాయ్‌బరేలీ-రఘురాజ్‌సింగ్ స్టేషన్ మధ్య నడుస్తున్న షటిల్ రైలు అటుగా వచ్చిందని వెల్లడించారు. అయితే లోకోపైలట్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేశామని, దర్యాప్తు చేస్తున్నామన్నారు. గత నెల 22న ఇలాంటి ఘటనే ఉత్తరప్రదేశ్‌లోని ప్రేమ్‌పూర్ వద్ద జరిగింది. ప్రేమ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్ కనిపించింది. ఆ మార్గంలో వెళుతున్న గూడ్స్ రైలు లోకో పైలట్ దీనిని గుర్తించి వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేయడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై గుర్తించిన అయిదు కిలోల సామర్థ్యం గల ఖాళీ సిలిండర్‌ను తొలగించామని స్థానిక పోలీసులు వెల్లడించారు. అలాగే గుజరాత్‌లోని కిమ్-కోసాంబ మధ్య కిమ్ వంతెన సమీపంలో సెప్టెంబర్ 21న పెను ప్రమాదం తప్పింది. రైల్వే ట్రాక్‌పై సేఫ్టీ పిన్ ఇలాస్టిక్ రైల్ క్లిప్‌ను తొలగించి, గరీబ్ రథ్ రైలును ప్రమాదానికి గురయ్యేలా చేయాలని చేసిన కుట్ర విఫలమైంది.